# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




గజ్వేల్ ఐవోసీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు

## గుబాళించిన గులాబీదండు

### గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్.. రెండుసెట్లు దాఖలు

- ఘన స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు
- పూలవర్షం కురిపించిన నాయకులు, కార్యకర్తలు
- ప్రచార రథంపై అభివాదం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- భారీగా ద్విచక్ర వాహనాల ర్యాలీ
- పెద్దఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

4



గజ్వేల్‌లో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

**గజ్వేల్ పట్టణం గులాబీమయమైంది.** గులాబీదండు గుబాళించింది. బైక్ ర్యాలీలతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. గురువారం ఉదయం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రం నుంచి సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో గజ్వేల్‌కు చేరుకున్నారు. తర్వాత సీఎం కేసీఆర్ ప్రత్యేక కాన్వాయ్‌లో ఐవోసీ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి రెండుసెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ప్రచార రథంపై నుంచి సీఎం కేసీఆర్ ప్రజలకు అభివాదం చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్, కేసీఆర్ జిందాబాద్, జైకేసీఆర్ అంటూ పెద్దఎత్తున జనం నినాదాలు చేశారు. గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. సీఎం పర్యటన గులాబీ శ్రేణుల్లో కొత్త జోష్‌ను నింపింది.

– గజ్వేల్, నవంబర్ 9



గజ్వేల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

- ఐదేండ్లు పరీక్ష రాసిన.. ఎన్ని మార్కులు వేస్తారనేది ప్రజల చేతుల్లోనే ఉంది
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే గోస పడతాం
- మిషన్‌కాకతీయతో చెరువులకు పూర్వవైభవం
- ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- సర్వమత ప్రార్థనలు నిర్వహించి సిద్దిపేటలో నామినేషన్ వేసిన మంత్రి



సిద్దిపేట మెహిన్‌పురా వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

## సిద్దిపేట గౌరవం నిలబెట్టుకుందాం

### జిల్లాకు ప్రత్యేకత.. ప్రతిష్ఠ ఉంది

**సిద్దిపేట గౌరవం నిలబెట్టుకుందామని** ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలో ఆయన సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక రిటర్నింగ్ కార్యాలయంలో అధికారి రమేశ్‌బాబుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట అంటే ఒక ప్రత్యేకత, ప్రతిష్ట ఉందని...ప్రజలే ప్రచారకులు అని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడతామని పేర్కొన్నారు. ఐదేండ్లు అనే పరీక్ష రాశా..ఎన్ని మార్కులు వేస్తారనేది ప్రజల చేతుల్లో ఉందన్నారు. సిద్దిపేట ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి పనిచేశానని, భగవంతుడి ఆశీస్సులు, సిద్దిపేట ప్రజల దీవెనతో మంచి మెజార్టీతో గెలుస్తామనే విశ్వాసం ఉందన్నారు.

– సిద్దిపేట, నవంబర్ 9




సిద్దిపేటలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

5

## మాటకారికి.. మంచిమనిషికి మధ్య పోటీ

నిపుణ IV

- మంచి మనసున్న ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి
- ఆయనపై హత్యాయత్నం జరగడం దారుణం



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా గులాబీమయమైన దుబ్బాక

- దవాఖాన నుంచి వచ్చి నామినేషన్ వేసే పరిస్థితి రావడం బాధేస్తున్నది..
- కొత్త ప్రభాకర్‌రెడ్డికి గులాబీ శ్రేణులు, ప్రజలంతా అండగా నిలవాలి
- ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తాం
- తెలంగాణలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ పక్కా
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరు
- దవాఖాన నుంచి అంబులెన్స్‌లో నేరుగా దుబ్బాక రిటర్నింగ్ కార్యాలయానికి వచ్చిన ప్రభాకర్‌రెడ్డి
- గులాబీమయంగా మారిన దుబ్బాక



దుబ్బాకలో నామినేషన్ వేసేందుకు వీల్‌చైర్‌లో వెళ్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి